### జిల్లాను కరువు ప్రాంతంగా

# ప్రకటించాలి..



భువనగిరి-నవభూమి :జిల్లాలో అనావృష్టి కారణంగా కరువు ఛాయలు ఏర్పడి పంటలు ఎండిపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లో ఏఓ జగన్ కు, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ కు వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ.. జలాలు అడుగండిపోయి రబీ సీజన్లో బోర్లు, బావుల కింద వేలాది ఎకరాలు సాగు కాబడిన వరి పొలాలు ఎండిపోయి నెర్రెలు పట్టినవి వరి పంట పొట్ట దశలో ఎండిపోయింది. పశువులు గొర్లు మేకలతో రైతులు మేపుతున్నారు. ఆరుగాలం కష్టపడి రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లోకి నెట్టి వేయబడ్డారు. స్థాయిలో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం పంట నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి ప్రభుత్వం తీసుకొచ్చి, వరి పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారము ఇప్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ డిమాండ్ చేశారు. ఫిబ్రవరి మాసంలోనే ఎండలు తీవ్రం కావడంతో భూగర్భ జలాల నీటిమట్టం తగ్గిపోయి బోర్లు, బావుల కింద సాగైనా వరి పంట ఎండిపోయిందనీ, రానున్న మార్చి ఏప్రిల్ నెలలో మరింత పంట ఎండిపోయే పరిస్థితులు దాపురించాయని అందుకు జిల్లాను కరువుప్రాంతగా ప్రకటించి ప్రభుత్వం ద్వారా కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రూ.25 వేల చొప్పున ఎకరానికి నష్టపరిహారం అందించాలని, మిర్చి కూరగాయలు రైతులని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో నేటికీ జమ కాకపోవడంతో ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశారని అన్నారు. ఇంతలో ఎండిపోగా మిగిలిన ఆ కొద్దిపాటి వరి పంట మార్చి నెలలో వరి కోతలు రానున్నందున రైతులు మరింత నష్టపోకుండా ఈ సీజన్లో త్వరగా వ్యవసాయ మార్కెట్ కేంద్రాలను, కేంద్రాలను తక్షణం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వరి పంట రైతుల వారీగా, తలవారీగా నష్టాన్ని అంచనా వేసి కరువు పరిస్థితులని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి జిల్లా నాయకులు మచ్చ భాస్కర్, గడ్డమీది సోములు, పాండాల మైసయ్య, రంగాకొండల్లు పాల్గొన్నారు.

### కౌలు రైతులకు ప్రభుత్వ

## సంక్షేమ పథకాలు అమలు చేయాలి







# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

04 మార్చి ,2025 మంగళవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in

### వరంగల్-ఖమ్మం-నల్గొండ టీచర్ ఎమ్మెల్సీగా

# శ్రీపాల్‌రెడ్డి



నల్లగొండ-నవభూమి: వరంగల్-ఖమ్మం-నల్గొండ టీచర్ ఎమ్మెల్సీగా శ్రీపాల్‌రెడ్డి.. మూడో స్థానానికే పరిమితమైన కాంగ్రెస్

రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితాలు వచ్చేశాయి. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు. అధికార పార్టీ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి, రేవంత్ రెడ్డి సన్నిహితుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మూడో స్థానానికే పరిమితమయ్యాడు. అలుగుబెల్లి నర్సిరెడ్డి రెండో స్థానంలో ఉన్నారు. ఇక ఈ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ కోదండరామ్‌కు భారీ షాక్ తగిలింది. ఆయన బలపరిచిన పన్నాల గోపాల్‌రెడ్డికి కేవలం 24 ఓట్లు మాత్రమే వచ్చాయి.

ఈ సందర్భంగా పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరెన్ని కుట్రలు చేసినప్పటికీ అంతిమంగా టీచర్లే గెలిచారని అన్నారు. తనపై బాధ్యత ఉంచి తమ అమూల్యమైన ఓటువ ఏసి ఎమ్మెల్సీగా విజయం చేకూర్చి పెట్టినందున ఇక నుంచి రానున్న రోజుల్లో పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు పటిష్టపరిచే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

ఓడిపోయినప్పటికీ విద్య ప్రైవేటీకరణ కాకుండా పోరాటం చేస్తానని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తెలిపారు. హర్షవర్ధన్ రెడ్డి ఎలిమినేషన్ తర్వాత నర్సిరెడ్డి గెలవననే ఆలోచనతో కౌంటింగ్ సెంటర్ నుండి బయటికి వెళ్లి మీడియా మిత్రులతో మాట్లాడారు.. ఓటమి అనేది సహజమని గతంలో నాకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన ఉపాధ్యాయులు ఎప్పుడూ శ్రీపాల్ రెడ్డికి ఇచ్చినట్లు తెలిపారు. మరోసారి తనకు ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ఓట్లు వేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన రానున్న రోజుల్లో విద్యా వైద్యం వ్యాపారీకరణ కావద్దు అని డిమాండ్‌తో పోరాటం చేస్తానన్నారు. శ్రీపాల్ రెడ్డి విజయాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్న ఆయన రానున్న రోజుల్లో విద్యాభివృద్ధి కోసం విద్య ప్రైవేట్ స్వీకరణ కాకుండా చూడడం కోసం పోరాటం చేస్తానని అన్నారు.

### పట్టణం, గ్రామాల్లో తాగు నీటి

## సమస్యను పరిష్కరించాలి



# విజేత డిగ్రీ పీజీ కళాశాలలో మెగా జాబ్‌మేళా నిరుద్యోగులకు ఉద్యోగాలు

## ప్రిన్సిపాల్ తెల్ల ధనుంజయ





**మిర్యాలగూడ నవభూమి, మార్చి 3:-**తమ కళాశాలలో విద్యతోపాటు ఉపాధి కల్పించేందుకు తమవంతు శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నామని స్థానిక విజేత డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ తెల్ల ధనుంజయ అన్నారు. సోమవారం న్యూలాండ్, ఎంఎస్ఎన్ లేబరేటరీస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో గ్రామీణ, పట్టణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారి జీవితాలలో వెలుగులు నింపుతున్నా కళాశాల విజేత డిగ్రీ పిజి కళాశాల అని ప్రతి ఏటా పలు ప్రఖ్యాత పరిశ్రమల సౌజన్యంతో జాబ్ మేళా కార్యక్రమాలను నిర్వహించి ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. జాబ్ మేళాలో సంస్థల ప్రతినిధులు మధుసూధన్, గణేష్ లు జాబ్ మేళాలో అభ్యర్థుల కు వ్రాత, మౌఖిక పరీక్షలు నిర్వహించగా పాల్గొన్న 28 మంది అభ్యర్థులలో 11 మంది ఎంపికయ్యారని తెలిపారు. ఎంపిక అయిన వారికి నియామక అందజేశారు. జాబ్ మేళాలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన కనుముక్కుల వెంకటేశ్వర స్వామి దేవాలయం

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 03 :**భూదాన్ పోచంపల్లి మండలంలోని కనుముక్కుల గ్రామంలోని గల శ్రీ శ్రీశ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయ 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం నాలుగో తేదీ నుండి ఆదివారం తొమ్మిదో తేదీ వరకు కొనసాగుతాయని ఆలయ చైర్మన్ మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి దంపతులు తెలిపారు. వారు మాట్లాడుతూ మార్చి 4 వ తేదీ మంగళవారం క్షీరాభిషేకం, 5తేదీ బుధవారంన ధ్వజారోహణం, 6 తేదీ గురువారం తేదీన స్వామి వారి తిరు కళ్యాణం, మహా అన్నదాన కార్యక్రమం,7 తేదీ శుక్రవారం 108 కలశాలతో స్వామివారికి క్షీరాభిషేకం, 8న శనివారం స్వామివారికి లక్ష పుష్పార్చన, 9న ఆదివారం చక్రస్నానం కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని వారు. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు పాక నరసింహ యాదవ్ అధ్యక్షులు కోట అంజిరెడ్డి, గౌరవ సలహాదారు గట్టు పాండురంగారెడ్డి, రంగ మధు ,నూకల లింగస్వామి యాదవ్ ,సభ్యులు కోట భూపాల్ రెడ్డి ,మట్టిపల్లి ఐలయ్య యాదవ్, మల్యోజు వేణుగోపాలాచారి ,మంచాల నవీన్ ,నెల కంటి లింగస్వామి యాదవ్, చుక్క దిలీప్, కోట సత్తిరెడ్డి, కోట చంద్రారెడ్డి, కట్కూరి వెంకటేష్ ,బోయపల్లి పురుషోత్తం రెడ్డి కోట లత ,చుక్క మంజుల, కర్నాటి భార్గవి, పట్నం పారిజాత,తదితరులు ఉన్నారు.



# పట్టణం, గ్రామాల్లో తాగు నీటి సమస్యను పరిష్కరించాలి




**మిర్యాలగూడ నవభూమి, మార్చి 3 :-** ప్రస్తుత వేసవి కాలంలో పట్టణం, గ్రామాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా అధికారులు ముందస్తు ప్రణాళిక చేసుకొని తాగు నీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామాల్లో మున్సిపాల్టీలో ప్రజాప్రతినిధులు లేరని అధికారులే ఇన్చార్జిలుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు ప్రస్తుతం ఎండలు విపరీతంగా కాస్తున్నాయని భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని దాని వలన తాగు నీటి సమస్య ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే దూరపు ప్రాంతాలకు వెళ్లి గ్రామీణ ప్రజలు తాగునీటిని తెచ్చుకుంటున్నారని మున్సిపాలిటీలో మంచినీరు కొనుక్కుని తాగుతున్నారని చెప్పారు. అన్ని గ్రామాలలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులను వెంటనే శుభ్రపరచి నీటితో నింపాలన్నారు. పెండింగ్లో ఉన్న తాగునీటి పైపుల మరమ్మతులను వెంటనే చేపట్టాలన్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో ఉదయం సాయంత్రం వేళలో మంచినీరు తాగునీరు అందే విధంగా చూడాలన్నారు. మిషన్ భగీరథ నీళ్లు కూడా కలుషితంగా వస్తుందని వాటిని శుభ్రపరిచి, శుద్ధిచేసి ప్రజలకు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాలు వార్డుల వారీగా అధికారులు బృందాలుగా ఏర్పడి తాగునీటి సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పుడే ఎండలు విపరీతంగా కాస్తున్నాయని భవిష్యత్తులో ఏప్రిల్, మే నెలల్లో ఎండలు విపరీతంగా ఉండబోతున్నాయని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారని దానికి అనుగుణంగా మంచినీటి సమస్య రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామాలలో వార్డులలో దోమల వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయాలన్నారు. ఏరోజుకారోజు పారిశుద్ధ్య పనులు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రంజాన్ నెల ఉపవాసాలు కొనసాగుతుందని ఉదయం, సాయంత్రంవేళలో మంచినీరు అందించడంతోపాటు విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మసీదుల వద్ద ప్రతిరోజు పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్యను పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎం.రవినాయక్, వినోద్ నాయక్, ఆయూబ్, అంజద్, పాషా పాల్గొన్నారు.

# కౌలు రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి

◆ **తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ**






**కోదాడ మార్చ్ 3 (నవభూమి ప్రతినిధి) :**కౌలు రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ లోని ఎల్ఐసి ఏజెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కౌలు రైతు సంఘం సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించడానికి గ్రామ సభలను ఏర్పాటు చేయాలని అన్నారు. కౌలు రైతులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని కూడా రైతులతో పాటుగా కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలి అని తీర్మానం చేసామన్నారు. మన రాష్ట్రంలో 60 లక్షల ఎకరాలకు పైగా పత్తి పంటను సాగు చేస్తున్నారు . ఇందులో గణనీయంగా పత్తి పంటను కౌలు రైతులు కూడా సాగు చేస్తున్నారన్నారు. ఈ పత్తి పంటకు వచ్చే గులాబీ రంగు రోగాన్ని నిరోధించడానికి లక్నోలో ఉన్నటువంటి నేషనల్ బొటానికల్ రీసెర్చ్ సెంటర్ ఒక మంచి టెక్నాలజీని కనిపెట్టింది అన్నారు. ఈ టెక్నాలజీని అంకుర్ అనే కంపెనీ తనను కలుపుకొని డెవలప్ చేయాలని కొరతా ఉంది. దానికి కేంద్ర ప్రభుత్వం యుపి ప్రభుత్వం అందుకు సిద్ధం కావద్దు అన్నారు. ఎందుకు అంటే గతంలో బిటీ వన్, బీటీ టు వీటిని తయారుచేసిన మానుసెంటు కంపెనీ బి1 బిటి టు వలన రైతులు దారుణంగా నష్టపోయారని అన్నారు. పురుగులను నియంత్రించేటువంటి బి1 బి2 లో లేకపోయింది. ఇప్పుడు లక్షల సంఖ్యలో ఉన్న రైతులకు గొప్ప ఊరటగా లక్నోలో ఉన్నటువంటి బొటానికల్ రీసెర్చ్ సెంటర్ లో తయారుచేసిన ఈ విత్తనం తీసుకువచ్చి హైదరాబాదులోని రాజేంద్రనగర్ లో విత్తన ఉత్పత్తి చేసి రైతులకు తగ్గింపు ధరలలో విత్తనాలను అందించాలి అని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ న్నామన్నారు. ఈ రాష్ట్రంలో దేశంలో రైతు సృష్టించే 70% సంపదను విత్తనాలను సృష్టించే కంపెనీల, ఎరువుల కంపెనీల, వ్యవసాయ యంత్ర పనిముట్ల కంపెనీల కు పోతా ఉన్నట్లు కనిపిస్తుంది అన్నారు. రైతులకు 30 శాతం మాత్రమే అందుతుంది అని ఐరోపా స్వచ్ఛంద సంస్థ ఓఈసీడి వ్యక్తం చేసింది. ఈ 70 శాతం ప్రైవేట్ కంపెనీల దోపిడీ చేయకుండా మార్కెట్ నియంత్రణ చట్టం, విత్తన చట్టం కూడా తీసుకుని రావాల్సిన అవసరం ఉంది అన్నారు. కౌలు రైతులకు రైతు భరోసా, రుణమాఫీ, అదేవిధంగా రైతు బీమా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 13 సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి. రాష్ట్రంలో 20 లక్షలకు పైగా కౌలు రైతులు ఉన్నారు. కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కౌలు రైతులను రైతులను రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడాలి అని వ్యవసాయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లి ప్రసాదు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీను, జిల్లాప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, బెజవాడ వెంకటయ్య, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రామారావు, కొత్తగూడెం అధ్యక్షులు నెహ్రూ, నల్లగొండ జిల్లా అధ్యక్షులు బండమీద వెంకటయ్య, రైతులు నరసింహారెడ్డి, యలమంద నాగేశ్వరావు, సంజీవరెడ్డి, నరసయ్య, దాసబోయిన రామయ్య, వెంకయ్య, పాపిరెడ్డి, తదితర రైతులు పాల్గొన్నారు.



# పోరాట ఫలితంగా పెరిగిన ఆసుపత్రి కార్మికుల వేతనాలు

## ఎఐటీయుసి యూనియన్ హర్షం



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 3:**–మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో కాంట్రాక్ట్, ఎ కార్మిక నాయకత్వం మధ్య జరిగిన చర్చలో భాగంగా హాస్పిటల్ సానిటిగేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ వేతనాలు పెంచుటకు కాంట్రాక్టు ఒప్పుకున్నారు, ఇందుకు కృషి చేసిన (హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎండి. సయీద్, కాంట్రాక్టర్ మల్లయ్యకు ధన్యవాదాలు, హర్షం వక్త్య పరిచారు. ఈ సందర్భంగా సయీద్ మాట్లాడుతూ గత కొంత కాలంగా కార్మికుల వేతనాలు పెంచాలని, ఇఎస్ఐ, పిఎఫ్ సక్రమంగా చెల్లించాలని అనేక మార్లు, అనేక పద్ధతుల్లో పోరాట ఫలితంగా ఈ రోజు వేతనాలు పెంచారు. రాష్ట్రం లోనే గత 6, 7 నెలలుగా ప్రభుత్వం బిల్లులు ఇవ్వలేని పరిస్థితి రాష్ట్రంలో అనేక హాస్పిటల్ లో వేతనాలు ఇవ్వాలని కార్మికులు, అనేక ఆందోళనలు వేరే చోట్ల జరుగుతున్నాయన్నారు. ఇవ్వలేక, ఇవ్వకపోవడంతో కార్మికుల పోరాటాలు, ఆందోళనలు కొనసాగుతున్నాయి, ఐనా మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ లో ప్రతి నెల కార్మికులకు వేతనాలు అందించిన ఘనత ఎఐటీయుసిదే అన్నారు. ఇందుకు సహకరించిన కాంట్రాక్టర్ కు ధన్యవాదాలు , కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ ఒప్పందం కూడా అక్టోబర్ మాసం వరకే అని తెలిపారు. పెరిగిన వేతనాలు మార్చి నెల నుండి అక్టోబర్ నెల వరకే అని. ఆ తరువాత చర్చలతో కొత్త వేతనాలు అమలవుతాయని ఆయన తెలిపారు. చర్చలో హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీను, నాగరాజు, సైదులు, కిషన్, శ్యామల, శాంతమ్మ, పర్వీన్,ఝాన్సి, సందీప్, జానకి రాముడు పాల్గొన్నారు.

# ఇప్పటివరకు హరిస్ రుచులు... నేటీ నుండీ నోరూరించే హలీం సెంటర్ చౌరస్తా కేఫ్

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 3:**– మిర్యాలగూడ పట్టణంలో రాజీవ్ చౌక్ (రౌండ్) వద్ద చౌరస్తా కేఫ్ లో పొట్టేలు మాంసం, స్వచ్ఛమైన నెయ్యితో హలీంసెంటర్ ను గయాస్, యూనస్ ల ఆధ్వర్యంలో ప్రారంభించారు. మసాలాలు, అన్ని రకాల డ్రై ఫ్రూట్స్ తో తయారుచేసే హలీం, హరిస్ ఘుమఘుమలతో ఆ రోడ్డు వెంట వెళ్లే ప్రతి ఒక్కరికి సందర్శించాలని, హలీం ఆరగించాలనే . హైదరాబాద్ మహానగరంలో 365 రోజులపాటు హరీస్, హలీం లభించే అవకాశం ఉండగా మిర్యాలగూడ పట్టణంలో మాత్రం పవిత్ర రంజాన్ మాసంలో హరీస్, హలీం సెంటర్లు ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. సాయంకాలం సమయంలో లభించే హలీం, హరీస్ ను తినేందుకు అన్ని వర్గాల ప్రజలు ఇష్టపడతున్నారు. ముస్లింలు ఉపవాస దీక్ష అనంతరం బలాన్నిచ్చే డ్రై ఫ్రూట్స్ ఉంటాయని హలీం ఆరగించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. రాజీవ్ చౌక్ రౌండ్ వద్దనే రెండు నుంచి మూడు సెంటర్లు, సాగర్ రోడ్డు హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు ఐయిదారు హరీస్, హలీం సెంటర్లు వెలిసాయి.



# ప్రధాన రోడ్డుపై బండ్లను తొలగిస్తారన్న భయంతో వెనక్కి చిరు వ్యాపారులు







**మిర్యాలగూడ నవభూమి, మార్చి 3** :మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన రోడ్లపై ట్రాఫిక్ మెరుగు పరచడానికి కఠిన నిర్ణయాలు తప్పవన్న అధికారుల పథకంతో, రోడ్డు వెంట ఉన్న చిరు వ్యాపారుల బండ్లను తొలగిస్తామని అధికారులు నిర్ణయించారు. దీంతో రోడ్డుపై నుండి స్వచ్ఛందంగా వెనుకకు జరిగి డ్రైనేజీలపై తమ బండ్లను సోమవారం పెట్టారు. స్థానిక సబ్ కలెక్టరేట్ లో శనివారం జరిగిన సమావేశంలో ఈ మేరకు సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డిఎస్పీ రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్, తహసీల్దార్ ఎన్. హరిబాబు, ఆర్ అండ్ బి, జాతీయ రహదారి అధికారులు ఈ మేరకుప్ శనివారం నిర్ణయం తీసుకున్నారు. చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా 5 చోట్ల అవకాశం కల్పిస్తామని చెప్పారు. అదేవిధంగా ఫుట్ పాత్ వ్యాపారుల వివరాలు సేకరణ పనులు మున్సిపల్ సిబ్బంది నేటి నుంచే చేపట్టారు. తొలగింపు కార్యక్రమం తప్పదని భావించిన చిరు వ్యాపారులు రోడ్డుపై నిర్మించిన డ్రైనేజీపైకి బండ్లు పెట్టారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది చిరు వ్యాపారుల పేర్లను నమోదు చేసుకుంటున్నారు. వారికి ప్రత్యామ్నాయ స్థలాల్లో దుకాణాలు పెట్టుకునేందుకు అనుమతినివ్వనున్నట్టు తెలిసింది.

# రామానుజాచార్యులు జయంతి... అనాధ ఆశ్రమంలో లయన్స్ దుప్పట్ల పంపిణీ

**మిర్యాలగూడ నవభూమి,మార్చి 3:**–లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో మిరియం పిల్లల ఆశ్రమంలోని విద్యార్థులకు దుప్పట్లు, రగ్గుల సోమవారం పంపిణీ చేశారు.లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షులు కార్యదర్శులు ఎనిగండ్ల లింగయ్య, బిఎం.నాయుడు మాట్లాడుతూ పేద విద్యార్థులకు అన్ని విధాల ఆదుకునే ఆపద్బాంధవుడిగా పేరొందిన విద్యావేత్త, రాష్ట్రపతి అవార్డు గ్రహీత అయిన కీ.శే. ముదుంబై రామానుజాచార్యులు 75వ జయంతి సందర్భంగా ముదుంబయ్ మంగతాయారు మిరియం పిల్లల ఆశ్రమంలో విద్యార్థులకు బెడ్ షీట్లను రగ్గులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో మొక్కపాటి వెంకటేశ్వరరావు డాక్టర్ రాజు పాశం రవీందర్ రెడ్డి నీలా మోహన్ రావు గుండా రామారావు అనంతరెడ్డి మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




# రేపటి నుంచి చండూరు జాతర..



**చండూరు–నవభూమి** :మార్చి 4 నుండి 9 వరకు చండూరులోని మార్కండేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా దేవాలయాన్ని విద్యుత్ ధీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇందులో భాగంగా మంగళవారం రాత్రి శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం జరగనుంది. స్వామి అమ్మవార్ల పట్టు వస్త్రాలను ఉదయం 50 జతల ఎద్దుల శకటం(ఎడ్ల బండి) మీద అమర్చిన మగ్గంపైన తయారు చేయనున్నారు. ఈ సందర్భంగా చండూరు పురవీధుల్లో ఊరేగింపు జరుగుతుంది. 6న గాయత్రి యజ్ఞం, 7న విమాన రథోత్సవం, 8న అగ్నిగుండాలు, 9న శ్రీ భూ,నీళా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంతో ఉత్సవాలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలకు కావలసిన ఏర్పట్లన్నీ పూర్తయ్యాయని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని దేవాలయ చైర్మన్ రావిరాల నగేష్ తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు.

# దివ్యభాల విద్యాలయంలో స్వపరిపాలన, వీడ్కోలు వేడుకలు..




**భువనగిరి–నవభూమి** :భువనగిరి మండలంలోని ఆనాజిపురం గ్రామ శివారులోని దివ్యబాల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు స్వపరిపాలన, వీడ్కోలు ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల వ్యవస్థాపకులు రేవ ఎఫ్ ఆర్ కాటరాజులు ముఖ్య అతిథిగా హాజరై , మాట్లాడారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. పాఠశాల కరస్పాండెంట్ కాట చిన్నప్ప మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులకు పదవ తరగతి జీవితానికి తొలిమెట్టు లాంటిదని దానిని చేయకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయు ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్‌లో సమస్యలు పరిష్కరించాలని డిఆర్డిఓకు వినతి..

**భువనగిరి–నవభూమి** :ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ ఆధ్వర్యంలో డి ఆర్ డి ఓ నాగిరెడ్డి ని కలసి ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు బబ్బూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. ఫీల్డ్ అసిస్టెంట్ లో క్షేత్రస్థాయిలో పనిచేసినప్పటికీ రెండు నెలల నుంచి వేతనాలు అందడం లేదని అన్నారు. జిల్లాలో సస్పెండ్ అయిన వారిని వెంటనే విధులకు తీసుకోవాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు అధికారికంగా ఐడి కార్డ్ జారీ చేయాలని కోరారు. ఉపాధి హామీ పనులపైన ఒక రోజు శిక్షణ కార్యక్రమం పెట్టి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కంకాల సిద్దిరాజ్, జనరల్ సెక్రెటరీ బైరగోని రమేష్, కోశాధికారి జెర్రిపోతుల ఉపేందర్, రజిత, నర్సింహా లు పాల్గొన్నారు.

